

https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279

# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 143 పేజీలు : 4 వెల: రూ : 2 మంగళవారం, 30 జులై 2024

# యుద్ధం చేద్దాం

## : ప్రధాని మోదీ

అగ్రనేత న్యూస్: ఫలానా చోటే దొరుకుతుందనేం లేదు. గ్రామాలకు సైతం విస్తరించిందిప్పుడు. కేవలం ఓ వర్గం వాళ్లే తీసుకుంటున్నారడానికీ వీల్లేదు. అబ్బాయిలు, అమ్మాయిలు.. చివరికి విద్యార్థులను సైతం ఆ ఊబిలోకి దింపేసింది డ్రగ్స్. సో, అందుగలదుఇందులేదనే సందేహమే వద్దు. ఎందెందు వెదికినా కనిపిస్తూనే ఉందిప్పుడు. మొన్ననే.. తిరుపతిలో న్యాయశాస్త్రం చదువుతున్న విద్యార్థులు గంజాయికి బానిసయ్యారు. ఏది చేస్తే నేరమో, ఏం చేస్తే జైల్లో పెడతారో, ఏం చేస్తే సమాజంలో పరువు పోతుందో బాగా తెలిసిన 'లా' స్టూడెంట్స్ సైతం మత్తుకు బానిసలుగా మారారు. ఈమధ్య మెడిసిన్ చదువుతున్న వాళ్లు కూడా 'డ్రగ్స్' రైడ్స్‌లో పట్టుబడ్డారు. ఆరోగ్యంతో పాటు భవిష్యత్తును సర్వనాశనం చేస్తుందని తెలిసినా.. ఆ ఉచ్చులో పడిపోతున్నారు. ఏం అనాలి వీళ్లనసలు. కొన్ని ఇంటర్నేషనల్ స్కూల్స్‌లో చదువుతున్న కొందరు విద్యార్థులు కూడా డ్రగ్స్ ఊబిలో చిక్కుకుపోయారు. కేవలం పెద్దపెద్ద స్కూళ్లలోనే అనుకుంటే పొరపాటే. గంజాయి చాక్లెట్లకు గవర్నమెంట్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులు కూడా బానిసలైన హిస్టరీ ఉంది. సో, డ్రగ్స్ మహమ్మారి కొందరికే పరిమితం అని చెప్పడానికి లేదు. యువత అయితే.. డ్రగ్స్ గుప్పెట్లోంచి బయటపడలేకపోతోంది.



డ్రగ్స్ ఉన్నా, తీసుకున్నా నేరమే. సరే.. నేరం గురించి పక్కనపెడదాం. యువ వయసులో డ్రగ్స్ తీసుకుంటే.. మున్ముందు ఎందుకూ పనికిరాకుండా పోతారు. యువత నిర్వీర్యం అయితే.. దేశానికే ప్రమాదం. అయినా సరే.. డ్రగ్స్‌కు దాసోహం అవుతున్నారు. ఇక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లయితే రోజుకొకరు చొప్పున పట్టుబడుతున్నారనే చెప్పాలి. ఇక్కడ యువత, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లంటే కేవలం మగాళ్లే కాదు ఆడవాళ్లు సైతం డ్రగ్స్ మత్తులో చిత్తవుతున్నారు. సినిమా రంగమైతే డ్రగ్స్ విషయంలో ఎప్పుడూ వార్తల్లోనే ఉంటూ వస్తోంది. అందుకే, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడదామని పిలుపునిస్తున్నారు ప్రధాని మోదీ. మన్ కీ బాత్‌లో భాగంగా డ్రగ్స్ నిర్మూలనపై మాట్లాడారు. మత్తు మహమ్మారిని నిర్మూలించేందుకు మానస్ హెల్ప్ లైన్ వినయోగించుకోవాలని దేశ ప్రజలను కోరారు. డ్రగ్స్ సరఫరా, వినియోగం గురించి ఎవరైనా సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు చెప్పాలని రిక్వెస్ట్ చేశారు. భారతదేశాన్ని డ్రగ్స్ ఫ్రీ కంట్రీగా మార్చే కార్యక్రమంలో అందరూ భాగసా-్వములు కావాలని పాల్గొనాలని కోరారు. డ్రగ్స్ తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం మాత్రమే కాదు.. వ్యక్తిగత జీవితం, కుటుంబ జీవితం, చదువు, ఉద్యోగం సమాజంపైన ప్రభావం చూపుతుంది. జీవితంలో అతిపెద్ద నష్టాన్ని మిగుల్చుతుంది. అందుకే, మానస్ హెల్ప్‌లైన్‌ను ఉపయోగించుకోవాలని చెబుతున్నారు ప్రధాని మోదీ.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో

# 2న సీఎం సమావేశం.

## ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష



రాష్ట్రంలో ఇటీవల పదోన్నతి పొందిన 30వేల మంది ఉపాధ్యాయులతో సీఎం రేవంత్‌రెడ్డి ఆగస్టు 2న సమావేశం కానున్నారు. ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్న సమావేశం ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం సంబంధిత ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ జితేందర్, ఆయాశాఖల కార్యదర్శులు శ్రీధర్, బుర్ర వెంకటేశం, హరిచందన, హైదరాబాద్ సీపీ శ్రీనివాస్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంత పెద్దసంఖ్యలో రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు తెలిపారు. ఈ పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులందరితో సీఎం నేరుగా మాట్లాడేందుకు ఆగస్టు 2న సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎల్బీ స్టేడియంలో దాదాపు రైన్ ప్రూఫ్ టెంట్స్ వేయించాలని సూచించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చే ఉపాధ్యాయులకు తగు పార్కింగ్ ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశ ప్రాంగణంలో కావాల్సిన మంచినీరు, పారిశుధ్యం తదితర సౌకర్యాలను కల్పించాలని సూచించారు.

## ఉదయం 5.30 గంటల నుంచే

# మెట్రో సేవలు ప్రారంభం



అగ్రనేత న్యూస్ , హైదరాబాద్ : నగరంలో మెట్రో రైళ్ల రాకపోకలు ఉదయం 5.30 గంటల నుంచే మొదలవుతాయని మెట్రో అధికారులు తెలిపారు. మెట్రో రైళ్లలో ప్రయాణించే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. దానికి తోడు ప్రస్తుతం ఉన్న సమయాలను పొడిగించాలని నగర వాసులు కోరుతున్నారు. ఈనేపథ్యంలో ప్రయా-ణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని మెట్రో రైళ్ల వేళలను పొడిగించాలని మెట్రో అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా సోమవారం నుంచి శుక్రవారం ఐటీ ఉద్యోగులు మెట్రో రైళ్లలోనే ఎక్కువగా ప్రయాణిస్తుండడంతో ప్రయోగాత్మకంగా శుక్రవారం ఉదయం 5.30 నుంచే మెట్రో రైలును నడిపామని, ఆ సమయంలో ప్రయాణి కుల ఆదరణ ఉండడంతో ఇక నుంచి ప్రతి రోజు ఉదయం 5.30 గంటల నుంచే అందించాలని నిర్ణయిం చామని తెలిపారు. మెట్రో రైళ్లు నగర వాసులకు ఎక్కువ సమయం అందుబాటులో ఉండేలా టైమ్ టేబుల్స్‌ను మారుస్తున్నామని, ప్రయాణికుల నుంచి ఇచ్చే డిమాండుకు అనుగుణంగా మార్పులు ఉంటాయని అధికారులు తెలిపారు. మూడు కారిడార్‌లలోని టర్మినల్ మెట్రో స్టేషన్‌ల నుంచి మెట్రో రైళ్లు ఉదయం 5.30 నుంచే అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు.

## రెవెన్యూ శాఖపై సమీక్షలో

# సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు



అగ్రనేత న్యూస్ :రెవెన్యూ శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు కీలక సమీక్ష నిర్వహించారు. గత ఐదేళ్లలో రెవెన్యూ శాఖలో తీసుకువచ్చిన చట్టాలు, అవి దుర్వినియోగం అయిన తీరుపై అధికారులతో చర్చించారు. సంస్కరణల పేరుతో కొత్త చట్టాలు తెచ్చి అక్రమాలకు పాల్పడిన విధానంపైనా సమీక్షించారు. పెరిగిన భూ వివాదాల నేపథ్యంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం తీసుకురావాల్సిన చర్యలపై చర్చించారు. ల్యాండ్ గ్రాబింగ్‌ను అరికట్టడానికి కొత్త చట్టాలు తేవాల్సిన అవ-సరం ఉందా.. ఉంటే ఎలాంటి కొత్త చట్టాలు తేవాలి?.. అనే అంశంపైనా అధికారులను ఆరా తీశారు. మరోవైపు%ొ% పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీపై సమావేశంలో ప్రస్తావించిన చంద్రబాబు.. భూ య-జమానులకిచ్చే పట్టాదారు పాస్ పుస్తకాలపై ప్రభుత్వ రాజముద్ర ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో భూ అక్రమాల ఆరోపణలపై, గత ఐదేళ్లలో రెవెన్యూ శాఖలో తీసుకువచ్చిన చట్టాలపై సమీక్ష నిర్వహించారు. పెరిగిన భూ వివాదాలను పరిష్కరించడంపైనా చంద్రబాబు పలు సూచనలు చేశారు.గత పాలనలో 22%ా%లో పెట్టిన భూములెన్ని? లాభపడింది ఎవరు? అక్రమంగా జరిగిన భూలావాదేవీలెన్ని? నష్టపోయింది ఎంత?, ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి ఎన్ని ఎకరాలు వెళ్లాయి? పూర్తి డేటాతో వచ్చేవారంతో మ-రోసారి సమీక్షకు రావాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. భూసర్వే పేరుతో రాష్ట్రంలో 77లక్షల రాళ్లు పాతారని చెప్పిన అధికారులు వివరణ ఇచ్చారు.. విశాఖ, చిత్తూరు, ప్రకాశం, నెల్లూరుల్లో అత్యధికంగా భూములపై ఫిర్యాదులు వచ్చాయని.. వాటిపై వచ్చేవారంలోగా పూర్తి డేటా కావాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్





రామంతాపూర్, జూలై 29( అగ్రనేత ):ఆషాడ బోనాల ఉత్సవాలలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ, రామంతాపూర్ డివిజన్ లోని పలు పలహారపు బండ్లు, తోటేల్లు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో చేయడం జెరిగింది పాల్గోన్న ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ కుమార్ పటేల్ మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. బోనాల ఉత్సవాలు శాంతియుత వాతావరణం లో ఆనందంగా జరుపుకోవడం సంతోషదాయకం అన్నారు. రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్ వాసులకు బోనాల శుభాకాంక్షలు అరుణ్ కుమార్ పటేల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజు గౌడ్ ,బాపి రెడ్డి, శివకాంత్,అశ్వంత్, శివ, చింటూ,భాస్కర్, తోటిలా పాలరాం బండి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఉప్పల్ వెంకటేశ్వర కాలనీ లో సీసీ కెమెరాలను ప్రారంభించిన కార్పొరేటర్ రజితారెడ్డి





ఉప్పల్, జూలై 29 ( అగ్రనేత ):ఉప్పల్‌లోని వెంకటేశ్వర కాలనీ లో సీసీ కెమెరాలను కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. వెంకటేశ్వర కాలనీ ప్రతినిధులు, అపార్టుమెంట్ వాసుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ప్రారంభోత్సవం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితా పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిదిగా విచ్చేసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. నేను సైతం కార్యక్రమం లో భాగంగా కమ్యూనిటీలో సీసీ కెమారాలను స్వచ్ఛందంగా ఏర్పాటు చేసినట్టుగా అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ గౌడ్ ,శ్రీనివాస్ ,పాండు ,లింగంపల్లి రామకృష్ణ ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,సోమయ్య ,కుమార స్వామి ,శ్రీధర్ ,లగాన్ ,చందు ,వినయ్ భాస్కర్ ,రుద్ర మురళి ,శ్రీశైలం ,రాజేష్ ,మధుసూదన్ రెడ్డి ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీఆర్ దృష్టికి భగాయత్ లే అవుట్ సమస్యలు

### -మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని కోరిన అసోసియేషన్

### -సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ రజితా రెడ్డి





**ఉప్పల్, జూలై 29( అగ్రనేత ) :** ఉప్పల్ భగాయత్ లోని హెచ్‌ఎండిఏ లే అవుట్ సమస్యలు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి వద్దకు చేరాయి. ఎన్నో ఏళ్లుగా పెండింగులో ఉన్న అభివృద్ధి, కల్పించాల్సిన సౌకర్యాలు, నిర్మించాల్సిన భవనాలు, ఏర్పాటు చేయాల్సిన కాంప్లెక్స్ లు, ఇతర వాటికి సంబంధించిన అనేక అంశాలను ఉప్పల్ భగాయత్ హెచ్‌ఎండీఏ లే అవుట్ అసోసియేషన్ ప్రతినిధులు రజిత పరమేశ్వర్ రెడ్డి కలిసి పలు విషయాలను వివరించారు. సీఎం దృష్టికి ఎనిమిదిన్నర ఎకరాల్లో మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ ఏర్పాటు విషయం:రజితాపరమేశ్వర్ రెడ్డి భగాయత్ లోని హెచ్‌ఎండిఏ లే అవుట్ లో ఉన్న అన్ని రకాల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయనున్నట్లుగా ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్ రెడ్డి తెలిపారు. లే అవుట్ లోని ఎనిమిదిన్నర ఎకరాల్లో మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ నిర్మాణం కూడా చేసేలా కృషి చేయనున్నట్లుగా అసోసియేషన్ ప్రతినిధులకు రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఈగ సంతోష్ ముదిరాజ్ ,నిధనకవి సుధాకర్ ,సోమ్ జంగయ్య ,గొరిగ రాజేష్ ,సోమ్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గురుజువాడా ఆషాడ మాసం బోనాల వేడుకలు



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అగ్రనేత ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా. జహీరాబాద్ శాసనసభ పరిది కోహీర్ మండలంలోని గురుజువాడ ఆషాఢం నెల బోనాల జాతర ఉత్సవాలు ఆదివారం నాడు గ్రామ ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారిని బోనాలు ఆషాఢంలోని చివరి ఆదివారం నాడు మైసమ్మ బోనాలు చేయడం పరిపాటి. అమ్మవారికి బెల్లంతో చేసిన అన్నం, రోగ నివారిణియైన వేపాకు సమర్పిచారు. అభిషేకం, విశేష పూజలతో బోనాల ఉత్సవం ప్రారంభమయింది హనుమన్ మందిరం నుండి మేళతాళాలతో తీసుకొచ్చి గ్రామంలోని దేవతలకి పూజలు చేస్తారు. ఆ తర్వాత బోనాల, ఉత్సవలు పోతురాజుతో ఊరంత ఊరేగించి చివరగా మైసమ్మ వారికి నిమజ్జనం చేస్తారు. అభిషే కం, శాంతి కల్యాణం నిర్వహించడంతో ఆషాఢ ఉత్సవాలు ముగుస్తాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ మైసమ్మ తల్లి ఆశీస్సులతో లోక కల్యాణం జరిగి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు బాగా కురిసి రైతులందరు పడి పంటలతో కళకళలాడలని అన్నారు. కార్యక్రమంలో పెద్దలు, యువకులు, మహిళలుగ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా చిల్కానగర్ డివిజన అభివృద్ధి : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్




చిలుకానగర్, జూలై 29 (అగ్రనేత ): చిల్కానగర్ డివిజన్లోని నార్త్ కళ్యాణపురి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు. డివిజన్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులకు సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, బింగి శ్రీనివాస్, ముద్దమ్ శ్రీనివాస్ యాదవ్, బాలు గౌడ్, బంటి గౌడ్, మార్క శీను, గణేష్ కాలనీ అధ్యక్షులు శివారెడ్డి, నర్సింహులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లు అవగాహన కలిగి ఉండాలి:ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి






ఉప్పల్, జూలై 29 ( అగ్రనేత ): ట్రాఫిక్ నిబంధనలు పాటించని ఆటో డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మి మాధవి పేర్కొన్నారు. సోమవారం ఉప్పల్ వీటి కమాన్ వద్ద ఆటో స్టాండ్ వద్ద డ్రైవర్లు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీఐ లక్ష్మి మాధవి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా వాహనాలు పార్కు చేసుకోవాలని సూచించారు. రోడ్లపై వాహనాలు పెట్టి ఇబ్బంది కలిగించే వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. ఆటో డ్రైవర్లు ఆటలకు సంబంధించిన డాక్యుమెంట్ సబ్మిట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ ఎస్ఐ చిరంజీవి పాల్గొన్నారు

# బీహార్‌లో కూలుతున్న బ్రిడ్జిలు :ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు



అగ్రనేత న్యూస్ : బీహార్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇటీవలే రాష్ట్రంలో అనేక బ్రిడ్జిలు ఒకదాని తర్వాత ఒకటి కూలిపోయిన విషయం తెలిసిందే . దీనిపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో తరచూ బ్రిడ్జి కూలిన ఘటనలపై కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇవాళ విచారణ చేపట్టింది.బ్రిడ్జిలు కూలిన ఘటనలపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఇవాళ విచారణ చేపట్టింది. ఈ మేరకు పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ బీహార్ ప్రభుత్వానికి నోటీసులు పంపింది. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న అన్ని వంతెనలు, నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిలపై అత్యున్నత స్థాయి స్ట్రక్చరల్ ఆడిట్ నిర్వహించాలని సూచించింది. అదేవిధంగా సాధ్యాసాధ్యాలను బట్టి బలహీనమైన నిర్మాణాలను కూల్చివేయడం లేదా పునర్నిర్మించడం వంటి చర్యలు చేపట్టాలని నోటీసుల్లో పేర్కొంది.కాగా, సివాన్, సరన్, మధుబని, అరారియా, తూర్పు చంపారన్, కిషన్‌గంజ్ జిల్లాల్లో ఇటీవలే పదుల సంఖ్యలో వంతెనలు కుప్పలకూలిన విషయం తెలిసిందే. వాటిలో కొన్ని వంతెనలు పాతవి కాగా, మరికొన్ని నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిలు. భారీ వర్షాల కారణంగా ఒకదాని తర్వాత ఒకటి కూలిపోయాయి. దీంతో బ్రిడ్జిల నాణ్యతపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది.

# లారీ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేేత.



రామన్నపేట, అగ్రనేత: మండల పరిధిలోని కొమ్మాయిగూడెం గ్రామ ఏఐటీయుసి యూనియన్ సభ్యులు గురిజాల లక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు..వారి కుటుంబానికి ఆసరాగా ఉండడం కోసం కొమ్మాయిగూడెం ఏఐటీయుసి లారీ డ్రైవర్స్ ఎ క్లీనర్స్ యూనియన్ తరుపున 26000/- రూపాయల ఆర్థికసాయాన్ని వారి కుటుంబ సభ్యులకుఅందచేసారు...అందచేసిన వారిలో ఏఐటీయుసి మండల అధ్యక్షులు బత్తుల సత్తయ్య, బాలగోని గణేష్, వీరమళ్ళ రామలక్ష్మయ్య, బుర్ర శ్రీశైలం,బోయపల్లి మల్లేశం, రేపాక రమేష్, వీరమళ్ళ నర్సింహ్మా, మాధవరెడ్డి, వి. రామనర్సింహ, కొండగడప వెంకటేశ్, కొండగడప అర్జున్, గోలి నవీన్ తదితరులు పాల్గొన్నారు

# పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

కూసుమంచి, అగ్రనేత న్యూస్ : పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండలంలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. తొలుత పాలేరులో సైడ్ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం తురకగూడెం నుంచి కిష్టాపురం వరకు, తురకగూడెం నుంచి చింతల తండా వరకు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. పల్లెల్లో మురుగునీటి సమస్య లేకుండా చూస్తామని తెలిపారు. ఇందుకోసం సీసీ, బీటీ రోడ్ల వెంట, వీధుల్లో పూర్తిస్థాయిలో డ్రైనేజీలు నిర్మిస్తామని అన్నారు. పారిశుధ్య సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని, తమది మాటల ప్రభుత్వం కాదని చేతల్లో చేసి చూపుతున్నామని అన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను వర్తింప చేస్తామని ప్రకటించారు. 37 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత వివిధ అనారోగ్య సమస్యలతో ప్రైవేటు హాస్పిటళ్ళలో చికిత్స చేయించుకున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు 37 మందికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన



సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు లోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. తద్వారా మొత్తం రూ.8,16,500 లబ్ధి చేకూరింది. ఈ కార్యక్రమాల్లో కూసుమంచి, తిరుమలాయపాలెం ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్, మంగీలాల్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, జొన్నలగడ్డ రవి, రామ సహాయం మాధవి రెడ్డి, హఫీజుద్దీన్, మంకెన వాసు, బజ్జూరి వెంకటరెడ్డి, భీష్మా చారి, యడవల్లి రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శీలం వీరభద్రం, పుల్లారెడ్డి, రామిరెడ్డి, పెంద్ర అంజయ్య, జీవన్ రెడ్డి, రమేష్ రెడ్డి , మామిడి వెంకన్న, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఒకటో రోజు ప్రారంభం మత్స్యకారుల శిక్షణ తరగతులు

కూసుమంచి అగ్రనేత:మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన వారి ఆర్థిక సహకారంతో, నేషనల్ అగ్రో ఫౌండేషన్ మరియు ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ వారి సౌజన్యంతో "ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గవర్నింగ్ బాడీ సభ్యులకు సాంకేతిక శిక్షణ బదిలీ మరియు క్షేత్రస్థాయి సందర్శన" అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా, కోడేరు మండలం, నర్సాయిపల్లి, కొండ్రావుపల్లి, బావాయిపల్లి మరియు పాస్పుల గ్రామాలకు చెందిన నాలుగు సహకార సంఘాల నుంచి 20 మంది మత్స్య కారులు హాజరైనారు. ఈరోజు కార్యక్రమానికి ప్రత్యేక అతిధిగా విచ్చేసిన డాక్టర్ జి. విద్యాసాగర్ రెడ్డి, ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ ఫిషరీస్, సెంచురియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్, ఆర్. సీతాపూర్, పరలకేముండి, గజపతి జిల్లా, ఒడిస్సా రాష్ట్రం గారు మాట్లాడుతూ. మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రైతులందరూ సద్వినియోగపరుచుకుని భవిష్యత్తులో మన తెలంగాణ రాష్ట్రాన్ని ఆక్వా హబ్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో సహకరించగలరని తెలిపారు. అదేవిధంగా చేపల యొక్క వివిధ రకాలైన విలువ ఆధారిత పదార్థాల తయారి గురించి మరియు వాటి యొక్క ప్రాముఖ్యతను గురించి సంక్షిప్తంగా మత్స్యకారులకు వివరించారు. డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త




మరియు హెడ్ గారు మాట్లాడుతూ. "మత్సరంగంలో ప్రస్తుతం అవలంబిస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానం మరియు క్షేత్రస్థాయి సందర్శన అను అంశంపై జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని మన తెలంగాణ మత్స్యకారులందరూ సద్వినియోగపరుచుకోగలరని కోరారు. అదేవిధంగా శ్రీ బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరియు భారతదేశంలో చేపల ఉత్పత్తి యొక్క ప్రస్తుత స్థితిగతుల గురించి తెలంగాణ మత్స్యకారులకు సంక్షిప్తంగా వివరించారు. కుమారి శ్రీ జి. చాముండేశ్వరి ఫిసిరిస్ ఫీల్డ్ ఆఫీసర్, ఖమ్మం జిల్లా గారు క్షేత్రస్థాయిలో మత్స్యకారుల యొక్క స్వహస్తాలతో చేపల యొక్క వివిధ రకాలైన విలువ ఆధారిత పదార్థాలను తయారు చేయించి చూపారు .

# బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర నూతన కమిటీ నియామకం

అగ్రనేత రిపోర్టర్ మల్కాజిగిరి :లాలపేట లోని శివాంజనేయ దేవస్థాన హాల్ లో బ్రాహ్మణ సేవా వాహిని నూతన రాష్ట్ర నూతన కమిటి నియామకం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చార్యులు పాల్గొన్నారు. సమావేశం లో సభ్యులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని నూతన్ కమిటి ఎన్నిక నిర్వహించారు. సంఘ స్థాపన నుండి ఎంతో కృషి చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బ్రాహ్మణులకు అనేక సహాయం సహకారం అందజేస్తూ సంఘని ముందుకు తీసుకెళ్తున్న రఘు కిరణాచార్యులుని తిరిగి ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. నూతన కమిటి సభ్యులుగా అర్చక, పురోహిత విభాగం అధ్యక్షులుగా సీతారామ శాస్త్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ పతంజలి శర్మ,ముఖ్య ప్రధాన కార్యదర్శి గా భాస్కర వజ్జులవేంకటేశ్వర శర్మ,ప్రధాన కార్యదర్శిగా హరి ఆంజనేయ అభిషేక్, ఉపాధ్యక్షులు గా రాకేష్ కొండపల్లి, సహాయ కార్యదర్శులు గా చిలక మర్రి వేణుమాధవ్ చార్యులు, భువనగిరి సందీప్ శర్మ, సంయుక్త కార్యదర్శులు రాఘవేంద్ర శర్మ, కాటూరి సందీప్, ప్రచార కార్యదర్శి గా అవునూరీ వేంకటేశ్వర రావు, కార్యనిర్వహణ కార్యదర్శి గా అక్కరాజు సుధాకర్ రావు, వీఆర్వో గా శేషం శ్రీకర్, యువ వాహిని రాష్ట్ర అధ్యక్షులుగా మెల్లూరి అఖిల్ శర్మ, కార్యదర్శులు గా నండూరి పవన్, కాటూరి వంశి, గ్రేటర్ అధ్యక్షులు గా మల్యాల వేంకటేశ్వర రావు, కన్వీనర్ గా వేదుల శ్రీనివాస్ శర్మ, ఉపాధ్యక్షులు



వెంకన్న గారి రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రఘు కిరణా చార్యులు మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమం కోసం 50 కోట్ల నిధులు కేటాయించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నమన్నారు. ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పథకాలు మరింత విస్తరింప చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా నియామకం అయిన నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ బ్రాహ్మణ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అందరికి సేవా చేయడంలో ముందుటామని అన్నారు.



# నేడే డయల్ యువర్ డిఎం

అగ్రనేత రిపోర్టర్ కాప్రా:ప్రయాణికుల రవణ సంబంధిత సమస్యల పరిష్కారానికి గాను డైలీ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ కుషాయిగూడ డిపో మేనేజర్ మహేష్ కుమార్ తెలిపారు. ఆర్టీసీ కుషాయిగూడ డిపో పరిధిలోని ఆయా రోడ్లకు సంబంధించి ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు గాను నిర్వహించే డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి ప్రయాణికులకు వినియోగించుకోవాలని కోరారు మంగళవారం సాయంత్రం 3 గంటల నుండి 4 గంటల వరకు ప్రయాణికులు డిపో మేనేజర్ కు కాల్ చేయగలరని ఆయన కోరారు ఈ అవకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని సూచించారు ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించడమే లక్ష్యంగా సమస్త కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు ఫోన్ చేయవలసిన నెంబర్ 9959226145 చేయగలరని కోరారు

# రాహుల్ నాయక్ జన్మదిన వేడుకలు



అగ్రనేత రిపోర్టర్ మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో రాహుల్ నాయక్ జన్మదిన వేడుకలు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ కుమార్ కార్యాలయంలో వారి ఆధ్వర్యంలో సోమవారం స్థానికుడు రాహుల్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ద బాబు అన్న చిన్న బాబు అన్న, సంపత్ రావు, హరీష్ రావు, సత్యనారాయణ, హరీష్, శంకర్ నాయక్, కాషా నగేష్ తదితరులు పాల్గొన్నారు.


# గోదాములను పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

అగ్రనేత న్యూస్ : ఖమ్మం రూరల్ మండలం లోని పెద్దతండా,ఖమ్మం వ్యవసాయ మార్కెట్, రఘునాథపాలెం మండలంలోని జింకలగూడెం గ్రామంలోని గోదాములను గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు సందర్శించారు.గోదాముల్లో ఉన్న నిల్వలను ఆయన పరిశీలించారు.గోదాముల సామర్థ్యం తో పాటు ఎంతమంది హమాలీలు ఉన్నారు లాంటి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని గోడౌన్ ఇంచార్జి కి నాగేశ్వరరావు గారు సూచించారు.తొలిసారిగా గోడౌన్ కి వచ్చిన చైర్మన్ కి గోడౌన్ సిబ్బంది శాలువా తో సన్మానించారు.అనంతరం నాగేశ్వరరావు గారు గోదాము ఆవరణలో మొక్కలు నాటారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ జావిద్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,%=వీ% పద్మావతి,మేనేజర్ సుందర్ లాల్,కార్పోరేటర్ మలీదు




వెంకటేశ్వర్లు,బచ్చలికూరి నాగరాజు,జెర్రిపోతుల అంజనీ, ఆనంద్,తదితరులు పాల్గొన్నా

# యువజన సమస్యల పై సమరశీల పోరాటాలు నిర్వహిస్తాం




**అర్హులైన ప్రతి ఒక్కరికీ నిరుద్యోగ భృతి ఇవ్వాలి**
**విజయవంతంగా ముగించిన డివైఎఫ్ఐ త్రీ టౌన్ మహాసభలు**
**17 మందితో డివైఎఫ్ఐ త్రీ టౌన్ నూతన కమిటీ ఎన్నిక**

ఖమ్మం త్రీ టౌన్/ యువజన సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించే దానికోసం ప్రత్యేక ప్రాణాలికలు రూపొందిస్తున్నట్లు డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ తెలిపారు స్థానిక ఖమ్మం త్రీ టౌన్ గుమస్తాల సంఘ భవనంలో జరుగుతున్న డివైఎఫ్ఐ త్రీ టౌన్ మహాసభలను ముగింపు సభలో పాల్గొన్న డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ దేశంలో యువజనలు ,అనేక సమస్యలు ఉద్యోగాలు లేక ఉపాధి లేక సరైన వైద్యం చేయించుకోవడానికి డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే ప్రభుత్వాలు యువజనలపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు అనంతరం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ డివైఎఫ్ఐ త్రీ టౌన్ 17 మందితో నూతన కమిటీ ని ప్రకటించారు. త్రీ టౌన్ నూతన అధ్యక్షుడిగా యర్రా సాయికుమార్ ,ప్రధాన కార్యదర్శి శీలం వీరబాబు తో పాటు ఉపాధ్యక్షులుగా యర్రా జ్ఞానేష్ దాసరి గణేష్ ,బోళ్ల సాయి, శ్రీకాంత్, సాయి రవితో పాటు పదిమందిని కమిటీ సభ్యులుగా ప్రకటించారు అనంతరం నూతనంగా ఎన్నికైన త్రీ టౌన్ అధ్యక్ష ,కార్యదర్శులు యర్రా సాయికుమార్ ,శీలం వీరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులు కి నోటిఫికేషన్ ఇవ్వాలని అదేవిధంగా అర్హులైన నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి ఇవ్వాలని ,స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ,త్రీ టౌన్ కేంద్రంగా మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని, స్థానిక పరిశ్రమలు స్థాపించి స్థానిక యువతకే ఉద్యోగాలు ఇవ్వాలని ,గంజాయి డ్రగ్స్ ను నిర్మించాలని ఈ సమస్యల పై మహాసభల్లో ప్రత్యేక తీర్మానం చేశామని ఈ తీర్మానాలను ప్రభుత్వం ఆమోదించి తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు ఈ ముగింపు సభలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సారంగి పాపారావు, యర్రా నగేష్, నాయకులు పవన్, రాజు ,కార్తీక్, సంజయ్, దావీద్, తదితరులు పాల్గొన్నారు.

# గత రెండు రోజులనుండి నెత్తినూరు కొట్టుకుంటూ ఆవేదన వ్యక్తపరిచిన అటువైపు కన్నెత్తి చూడని అధికారులు





అగ్రనేత రిపోర్టర్ మల్కాజిగిరి: గత రెండు రోజుల నుండి వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని అనంత్ నగర్ కాలనీ లో నిబంధనలకు విరుద్ధంగా ఆరున్నర అంగుళాల బోర్ వేస్తున్నారు. బోర్ నుండి వస-్తున్న బురద జలాలతో వాహనదారులు, కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. నెత్తినూరు కొట్టుకుంటూ ఆవేదన వ్యక్తపరిచిన అటువైపు కన్నెత్తి చూడని అధికారులు. పండగ పూట స్థానికులను పరేషాన్ చేస్తున్న అక్రమ బోరుదారులకు అండగా నిలుస్తున్నది అధికారులే అని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని అనంత్ నగర్ కాలనీ వాసులకు గత రెండు రోజుల నుంచి బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయాలకు బోనాలతో బయలుదేరే భక్తులకు అక్రమంగా వేస్తున్న బోరుద్వారా వస్తున్న బురద మట్టి జలాలతో రోడ్లన్నీ నిండిపోయాయి ఇబ్బంది కలిగిస్తున్నాయని స్థానికులు ఫిర్యాదు చేసినా కూడా అటువైపు కన్నీటి చూడని అధికారులు. ప్రజల సొమ్ము పన్నులుగా ఇస్తుంటే వాడితో జీతాలు తీసుకుంటున్న అధికారులు. ప్రజలకు ఇబ్బంది కలుగుతున్న ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడానికి కారణం ఏమిటని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజుల నుండి ఎంతో ఇబ్బంది పడుతున్నా ఎన్ని మార్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేసిన ఎందుకు స్పందించడం లేదు, నిద్రమత్తు వదలండి అధికారుల్లారా చర్యలు తీసుకుంటారా లేదంటే ఇలాంటి సంఘటనపై ధర్నాలు చేయ-మంటారా అని హెచ్చరిస్తున్న కాలనీవాసులు. కనీసం సంవత్సరానికి ఒకసారి వచ్చే పండుగ అయినా ప్రశాంతంగా చేసుకోనివ్వరాని అధికారులను పత్రికా ద్వారా ప్రశ్నించి ఆవేదన వ్యక్తపరిచిన స్థానికులు. అధికారులు జీతాలు తీసుకుంటున్నారా లేదా ఇలాంటి అక్రమాలు చేసేవారి నుండి సంపాదించుకొని పబ్బం గడుపుకుంటున్నారా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, స్థానిక కాలనీవాసులు కోరుతున్నారు.

# మొహమ్మద్ జునైద్ ఎంగేజ్మెంట్ లో పాల్గొన్న నవనిర్మాణ ప్రజా సమితి నాయకులు



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అగ్రనేత ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలో ఏషియన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నవనిర్మాణ ప్రజా సమితి నాయకుని ఎంగేజ్మెంట్ మొహమ్మద్ జునైద్ ఎంగేజ్మెంట్లో నవనిర్మాణ ప్రజా సమితి ప్రధాన కార్యదర్శి సయ్యద్ జమీరుద్దీన్ శాలువా మరి పూలమాలతో సన్మానించారు మరియు నవనిర్మాణ ప్రజా సమితి బృందం కూడా సన్మానించారు ఈ కార్యక్రమంలో నవనిర్మాణ ప్రజా సమితి వ్యవస్థాపకుడు మొహమ్మద్ అల్లావుద్దీన్, ఇర్మియ ,మహమ్మద్ అహ్మద్, మొహమ్మద్ రబ్బాని, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణ పొందవచ్చు



**- ఎస్ఐ కాశీనాథ్**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అగ్రనేత ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నేటి సమాజంలో అసాంఘిక లైంగిక వేధింపులు భాగంగా ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతగానో ఉపయో గపడుతుందని విద్యార్థులకు జహీరాబాద్ టౌన్ ఎస్ఐ కాశీనాథ్ తెలిపారు. జహీరాబాద్ పట్టణంలో కరాటే విద్యార్థులకు బెల్టు ను పంపిణీ చేసి, అనంతరం మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల శారీరక ఉత్తేజం కల్పి స్తుంది వ్యాయామం మనశ్శాంతిని ఇస్తుంది, మనిషికి ఎలాంటి రోగాలు రాకుండా వ్యాధి నిరోధక శక్తి కూడా కాపాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆరాధన రెడ్డి, కరాటే మాస్టర్ కృష్ణ కరుణ్, విద్యార్థులకు తల్లిదండ్రులు సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సూపర్ స్టైలిష్ రాజాసాబ్‌గా ప్రభాస్ ఎంట్రీ.





గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ కాంపౌండ్ నుంచి చాలా కాలం తర్వాత వస్తోన్న కామెడీ ఎంటర్‌టైనర్ రాజాసాబ్ . మారుతి డైరెక్షన్‌లో వస్తోన్న ఈ చిత్రం హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోంది. మలయాళ భామ మాళవికా మోహనన్ , ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. కాగా ప్రభాస్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రాజాసాబ్ గ్లింప్స్ షేర్ చేసింది మారుతి టీం.ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతున్న విజువల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. గ్లోబల్ స్టార్ ప్రభాస్‌ను చాలా రోజుల తర్వాత సూపర్ కూల్ అండ్ స్టైలిష్ అవతార్‌లో చూసి సంబరాలు చేసుకుంటున్నారు అభిమానులు, మూవీ లవర్స్.మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన రాజాసాబ్ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నాడు.సంజయ్ దత్ ఈ చిత్రంలో ప్రభాస్ తాతగా కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. రిద్ధి కుమార్ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రాజాసాబ్‌ను 2025 సంక్రాంతి సీజన్‌లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తుండగా%౨% దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# నేడు డయల్ యువర్ డీఎం

అగ్రనేత న్యూస్ : ఆర్టీసీ చెంగిచెర్ల డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి గాను డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో సోమవారం ఆమే మాట్లాడుతూ చెంగిచెర్ల డిపో పరిధిలో నడుస్తున్న ఆయా రూట్లలోని ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి గాను మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు డిపో మేనేజర్ సెల్ నెంబర్ 7893088433 కు కాల్ చేయాలని కోరారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని ఆమే కోరారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత




అగ్రనేత కోదాడ : మండల పరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన ఆత్కూరి హనుమంతరావు ఇటీవల అనారోగ్యంతోమృతిచెందాడు .ఆయన దశదినకర్మ కార్యక్రమాలకు గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు కాసాని వెంకటేశ్వర్లు సోమవారం 10వేల రూపాయలను ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పేద ప్రజలకు విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ప్రతిఒక్కరు తమకు ఉన్నదానిలో కొంత మేర సేవకార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్కూరు శ్రీనివాసరావు, పెద్దారపు సైదులు, తెల్ల గోర్ల కొండ, వెలుట్ల వీరాంజనేయులు తదితరులు ఉన్నారు.

# త్రైత సిద్ధాంతం ద్వారానే దేవుడి జ్ఞానం

**ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో ధర్మ ప్రచారం**

అగ్రనేత కోదాడ : త్రైత సిద్ధాంతం ద్వారానే దేవుడి జ్ఞానం పూర్తిగా అర్థం చేసుకోగలమని ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక కోదాడ శాఖ సభ్యులు పేర్కొన్నారు. హుజూర్ నగర్ పట్టణంలో ధర్మ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ మతములో ద్వైత, అద్వైత, విశిష్టాద్వైత సిద్ధాంతాలు ఉన్నాయన్నారు. మతం ద్వారా దేవుడిని చేరుకోలేమన్నారు. కుల, మతాలకు అతీతంగా దేవుడి గురించిన జ్ఞానం తెలుసుకోవాలనుకునేవారికి ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, బైబిల్, ఖుర్ ఆన్ గ్రంథాలతో పాటు 100 కు పైగా గ్రంథాలను చదవడం ద్వారా పూర్తి సంతృప్తి కలుగుతుందన్నారు. దేవుడి (సృష్టికర్త) జ్ఞానానికి పుట్టినిల్లు లాంటి దక్షిణ భారతదేశంలో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు ద్వారా బ్రహ్మ విద్యా శాస్త్రం 100 గ్రంథాల్లో అందుబాటులోకి రావడం మన అదృష్టం అన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ త్రైత సిద్ధాంత గ్రంథాలు చదివి ఆత్మజ్ఞానం గురించి తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటికి తిరిగి గ్రంథాలను పరిచయం చేశారు. ధర్మ ప్రచారంలో ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక కోదాడ శాఖ అధ్యక్షుడు



పోటు వెంకటేశ్వర్లు, ముత్తవరపు శైలజ, ఉల్లి అరుణ, జాస్తి శివరామకృష్ణ, బుద్దా వీరన్న, చల్లా నర్సింహారావు పాల్గొన్నారు.

# నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జిల్లా చైర్మన్ గా సుదగాని ఉదయ్ కిరణ్



యాదాద్రి, అగ్రనేత : జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ గా ఆలేరు నియోజకవర్గానికి చెందిన సుదగాని ఉదయ్ కిరణ్ ను నియమిస్తూ హైదరాబాద్ లోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఎన్సిఆర్సి జాతియ చైర్మన్ డాక్టర్ ఎం.వి.ఎల్ నాగేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ లు నియామకపు ఉత్తర్వులు అందచేశారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ కొంత మంది స్వార్ధపరులు సొంత లాభం కోసం చిన్నపిల్లలు తాగే పాల దగ్గరి నుండి ప్రాణాపాయ పరిస్థితులలో అందించే ఔషధాల వరకు అన్నిటిని కల్తీచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, మరో వైపు కార్పోరేట్ కంపెనీలు, బడా వ్యాపార సంస్థలు, హొటళ్లు, రెస్టారెంట్ లు నిర్లక్ష్యంతో కాలం చెల్లిన నాణ్యత లేని వస్తువులను విక్రయిస్తున్నాయని ప్రతి రోజు పత్రికల్లో చూస్తూనే ఉన్నామని ఇలాంటి పరిస్థితులను అడ్డుకునేందుకు నేషనల్ కన్స్యూమర్ రైట్ కమిషన్ వినియోగదారులకు అండగా ఉంటుదని ఉదయ్ కిరణ్ తెలిపారు. చట్ట పరంగా తమ హక్కులను కాపాడుకునేందుకు అందరం కలిసికట్టుగా పోరాడి కల్తీభూతాన్ని తరిమి కోట్టాలని పిలుపు నిచ్చారు. తనకు ఈ బాధ్యతలను ఇచ్చిన ఎన్.సి.ఆర్.సి ఫౌండర్ ,జాతియ చైర్మన్ డాక్టర్ ఎం.వి.ఆర్ నాగేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# చికిత్స కోసం యూఎస్‌కు షారుఖ్‌ఖాన్..!



బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్‌ఖాన్ యూఎస్‌కు వెళ్లనున్నాడన్న వార్త ఒకటి బీటౌన్‌లో రౌండప్ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం కంటి నొప్పి కారణంగా డాక్టర్లను సంప్రదించాడు షారుఖ్‌ఖాన్. అయితే అత్యవసర చికిత్స కోసం యూఎస్ వెళ్లాలని డాక్టర్లు సూచించారు. ఈ నేపథ్యంలో షారుఖ్‌ఖాన్ ఇవాళ రాత్రి కానీ లేదా రేపు యూఎస్‌కు పయనం కానున్నాడట.షారుఖ్ ఖాన్ వెంట సతీమణి గౌరీఖాన్, కుమారుడు ఆర్యన్ ఖాన్ కూడా యూఎస్‌కు వెళ్లనున్నట్టు తెలుస్తోంది. ఎవరూ ఊహించని విధంగా షారుఖ్‌ఖాన్‌కు అత్యవసర చికిత్స అని వార్తలు రావడంతో ఆందోళనకు లోనవుతున్నారు అభిమానులు. బాద్ షా కంటి బాధ నుంచి త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నారు. ఈ ఏడాది కోల్‌కతాలో ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా షారుఖ్‌ఖాన్ వడదెబ్బకు లోనైన విషయం తెలిసిందే.

# పాస్టర్ల నూతన కమిటీ ఎన్నిక

అగ్రనేత, కోదాడ :కోదాడ నియోజకవర్గం నడిగూడెం మండలం పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీని మండ లో సోమవారం నాడు పాస్టర్స్ నూతన కమిటీ ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు కమిటీ మండల అధ్యక్షులుగా కె. యేసురత్నం, వైస్ ప్రెసిడెంట్ జ్ఞాన రత్నం, సెక్రటరీ రాజు ట్రెజరర్ గోపినాదు మెంబర్స్ జాన్ మార్క్, మహేష్,జాన్ వెస్లీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ నియోజకవర్గ కోర్ కమిటీ చైర్మన్ రేవా. సిహెచ్ లూకా కుమార్,వైస్ చైర్మన్ రేవ వి విశ్రీనివాస్ గౌడ్, కోర్ కమిటీ మెంబర్స్, రేవ జి ఆర్ అబ్రహాం, రేవ డి.దానియేలు,తదితరులు పాల్గొన్నారు



# కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యం



కొండమల్లేపల్లి, అగ్రనేత : భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బొడిగె సాంబశివ గౌడ్ గారి అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నల్లగొండ మాజీ పార్లమెంట్ కన్వీనర్ నక్క వెంకటేశ్ యాదవ్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లోగా హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీం లను నెరవేరుస్తాం అని చెప్పి గద్దె ఎక్కిన ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నెరవేర్చడం లేదు అని హెచ్చరించడం జరిగింది అదే విధంగా నూతన రేషన్ కార్డులు,రైతు ఋణ మాఫీ మరియు స్థానిక సమస్యల గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ చెనగోని శివ గౌడ్,ఉపాధ్యక్షులు పాక నగేష్,కుంభం గిరి గౌడ్,జంగిటి మల్లేష్ యాదవ్,యువమోర్చా జిల్లా కార్యదర్శి భూతరాజు భరత్ కుమార్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు ఎండి జహీర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వరికుప్పల వెంకటయ్య,వశ్య నాయక్, విజయ్, జనార్దన్, మత్రు, అంజి నాయక్, హనుమంతు, బొడ్డు యాదయ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు



# ఘనంగా ముకేశ్ గౌడ్ వర్ధంతి

హైదరాబాద్, అగ్రనేత : మాజీ మంత్రివర్యులు మూల ముకేశ్ గౌడ్ 5వ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ మాజీ శాసనసభ్యులు పి.విష్ణువర్ధన్ రెడ్డి తో కలసి నివాళులుఅర్పించిన టీపీసీసీ మాజీ కార్యదర్శి గోదాస్.పృథ్వీరాజ్.

# సమస్యలకు కేరాఫ్ అడ్డాగా సంక్షేమ వసతి గృహాలు

**పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ప్యాకెట్ మనీని విడుదలచేయాలి**
**పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలి**
**కెవిపిఎస్ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్లో అధ్యయన యాత్రలు**
**అరూరి కుమార్**
**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

వరంగల్, జూలై 29 : సమస్యలకు కేరాఫ్ అడ్డాగా సంక్షేమ వసతి గృహాలు నెలకొన్నాయని, ఏళ్ల తరబడిగా పెండింగ్లో ఉన్న విద్యార్థుల ప్యాకెట్ మనీని తక్షణమే విడుదల చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు 2500 రూ-పాయలకు పెంచాలని, ప్యాకెట్ మనీ 1000 రూపాయలు ఇవ్వాలని, జిల్లావ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్స్ సమస్యలపైన అధ్యయన యా-త్రలు నిర్వహిస్తున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్సి హాస్టల్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో సమస్యలపై అధ్యయనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆరూరి కుమార్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని, ప్రస్తుతం ఉన్న మెనూను సక్రమంగా అమలు చేసి విద్యార్థులకు సరైన పోషకాహారాన్ని అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్టల్లో సురక్షిత మంచినీటి సౌకర్యం లేదని, నల్లా నీళ్లు తాగుతున్నారని అన్నారు. దోమల నివారణకు దోమ తెరలు, కిటికీలకు జాలీలు లేకపోవడంతో దోమలు విపరీతంగా కుడుతున్నాయని విద్యార్దులు సర్వేలో వాపోయారు. బాలుర ఆనంద నిలయంలో గదులు కురుస్తున్నాయని, వరంగల్ జిల్లాలోని హాస్టల్స్ అద్దె భవనాలలో. నడిపిస్తున్నారని అద్దె భవనాల పెండింగ్ బిల్లులు సకాలంలో విడుదల గాక బిల్డింగ్ నిర్వహణ సైతం నరకొరగా ఉండి అసౌకర్యంగా ఉంటుంది, కిరాయిగదులలోని. అదనపు గదులను, డైనింగ్ హాళ్లను లేవన్నారు అన్నిమెటీరియల్స్ ను, ఆట వస్తువులను వెంటనే ప్రభుత్వం అందించాలన్నారు. హాస్టల్లో ఉదయం పూట పెట్టాల్సిన టిఫిన్ ప్రతిరోజు కిచిడీ మాత్రమే పెడుతున్నారని, కనీసం ఇడ్లీ, వడ, పూరి,



దోష వంటి టిఫిన్లకు విద్యార్థులు నోచుకోవట్లేదని విమర్శించారు. విద్యార్థులకు సన్న బియ్యం వండటం లేదని, నాసి రకమైన బియ్యం, సరుకులతో చాలిచాలని ఆహారాన్ని అందిస్తూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారని వారు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం లేకపోవడంతో చదువులపై దాని ప్రభావం పడుతుందన్నారు. సోషల్ స్థానిక హాస్టల్స్ సమస్యలన్నీటిని తక్షణమే పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపుదలకు తక్షణమే బడ్జెట్ కేటాయించాలన్నారు. హాస్టల్ కు ప్రభుత్వ వైద్యాధికారులు నెలకోసారి సందర్శించి విద్యార్థుల ఆరోగ్య సమస్యల్ని తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్ సమస్యల సాధనకై జిల్లావ్యాప్తంగా సర్వేలు చేసి భవిష్యత్ కార్యాచరణ, దశల వారిగా పోరాటాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉసిల్ల కుమార్ ఇమ్మడి శ్రీనివాస్ మందకృష్ణ దరిపెల్లి కుమార్ ఇల్లందులో ఎలీషా మరియు వెలుషమ్మ తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com